# 12. ఎన్నికల ప్రక్రియ

* ప్రపంచంలో పెద్దదైన ప్రజాస్వామ్యదేశము భారతదేశము.
* ప్రాతినిధ్య ప్రభుత్వాలలో ప్రజా ప్రతినిధులు నిర్ణయాలు ప్రజల సంక్షేమం కోసం ప్రజల కొరకు తీసుకొంటారు.
* భారత రాజ్యాంగము మనకు ఎన్నికల వ్యవస్థను ఏర్పరచింది.
* భారత రాజ్యాంగము దేశంలోని వయోజనులందరికీ ఓటు హక్కుని ప్రసాదించింది. కుల, మత, జాతి, లింగ వివక్షలు లేకుండా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించబడింది. దీనిని సార్వత్రిక వయోజన ఓటు హక్కు అంటారు.
* 1988 కి ముందు 21 సం॥రాలు కనీస వయస్సుగా ఓటు వేయడానికి అర్హతగా ఉండేది.
* రాజ్యాంగము నందు 63వ సవరణ ద్వారా 1988లో ఓటు వేయుటకు కనీస వయస్సు 18 సం॥రాలుగా మార్చడం జరిగింది.
* 1950 జనవరి 25న భారత ఎలక్షన్ కమీషన్ ఏర్పడింది. అందుకే
* భారత ప్రభుత్వము జనవరి 25వ తేదీని "జాతీయ ఓటర్ల దినోత్సవముగా జరుపుటకు నిర్ణయించింది.
* ఎవరైతే 18సం॥రాలు నిండినట్లు గుర్తింపబడి, ఓటు హక్కు కోసం అప్లై చేసుకున్న వారికి ఓటరు కార్డులు ఇవ్వడం జరుగుతుంది. 18 సం॥ నిండిన భారత పౌరులకు ఓటర్లుగా అర్హులు.
* పార్లమెంట్‌లో 2 సభలు ఉంటాయి. ఒకటి లోక్‌సభ రెండు రాజ్యసభ లోక్ సభ అనగా దిగువసభ, రాజ్యసభ అనగా – ఎగువసభ.
* లోక్‌సభలో 543 మంది సభ్యులు, ఇద్దరు నామినేటెడ్ సభ్యులు 543 + 2 =545 మొత్తం. వీరు 5 సం॥రాలు పదవిలో ఉంటారు.
* రాజ్యసభలో సభ్యులు 250 మంది అందులో 238 మంది ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోబడతారు. వీరు 6 సం॥రాలు పదవిలో ఉంటారు.
* రాజ్యసభలో 12 మందిని (వివిధ రంగాలలో ప్రముఖులను) రాష్ట్రపతి నియమిస్తాడు.
* ఎన్నికల సంఘం 1950 జనవరి 25న స్థాపించబడింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం ఢిల్లీలో కలదు.
* మొదటి సాధరణ ఎన్నికలు 1951–52 సం॥లలో జరిగింది.
* ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లు నమోదు జాబితాను తయారు చేయడం, కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఎన్నికలు నిర్వహించటం దీని విధి.
* మొదట ఎన్నికల సంఘం ఏకసభ్య సంఘం. మొదటి కమీషనర్ సుకుమార్ సేన్ (1898–1961)
* 1989లో ఎన్నికల సంఘానికి మార్పులు జరిగాయి ఇది త్రిసభ్య సంఘంగా మారినది. ముఖ్య ఎన్నికల కమీషనర్ మరియు ఇద్దరు అదనపు ఎన్నికల కమీషనర్లు. వీరు పౌరసేవలు విభాగం నుండి ఎంపిక అవుతారు.

* 2014 ఎలక్షనుండి నోటాను ప్రారంభించారు.
* ఎలక్షన్ సంఘం గురించి 324 ఆర్టికల్ తెలియజేస్తుంది. – ఎలక్టోరల్స్ అనగా ఓటర్ల జాబితా.
* ప్రస్తుత కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి – ఒ.యమ్. ప్రకాశ్‌రావత్.
* వీరు 6సం॥రాలు పదవీకాలం కలిగివుంటారు. లేదా 65 సం॥రాలు నిండాలి. ఏది ముందు అయినచో దాని ప్రకారం పదవీ కాలం ఉంటుంది.
* పార్లమెంట్‌లో 2/3 వంతు యమ్.పిలు ఆమోదించినట్లయితే ముఖ్య ఎన్నికలు అధికారిని పదవి నుండి తొలగించవచ్చును. .
* ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం ఏర్పడినది. 1994వ సం॥లో 2014లో విభజన తర్వాత 31-01-2016లో ఏర్పడినది.
* రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాష్ట్ర గవర్నర్ చేత నియమించబడతారు. ఇతని పదవీ కాలం 5సం॥రాలు.
* ప్రస్తుత రాష్ట్ర ఎన్నికల కమీషనర్ – యన్.రమేష్‌కుమార్
* ఎన్నికల సంఘానికి ప్రత్యేకంగా ఎన్నికల గణం లేదు. ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులను ఎన్నికల సమయంలో సిబ్బందిగా వినియోగిస్తారు.
* లోక్‌సభకు లేదా రాష్ట్ర శాసన సభలకు జరిగిన సాధారణ ఎన్నికలలో పోలయిన ముఖ్యమైన ఓట్లలో కనీసం 4 శాతం ఓట్లు పొందిన పక్షాన్ని రాష్ట్ర స్థాయి రాజకీయ పక్షంగా గుర్తిస్తారు.
* కనీసం నాలుగు రాష్ట్రాలలో గుర్తింపు పొందిన రాష్ట్ర / ప్రాంతీయ స్థాయి పక్షాన్ని జాతీయ స్థాయి పార్టీగా గుర్తిస్తారు.
* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (Chief Electoral Officer) – సిసోడియా
* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ (Chief Electoral Commissioner) యన్.రమేష్‌కుమార్
* **<u>మ్యానిఫెస్టో :-</u>** ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు తామ చేయదలుచు కొన్న కొన్ని ప్రజాహిత కార్యక్రమాలను, సిద్ధాంతాలను బహిర్గత పరిచే పత్రంను మ్యానిఫెస్టో అంటారు.
* **<u>సాధారణ ఎన్నికలు</u>** :– దేశంలో అన్ని లేదా చాలా నియోజకవర్గాలలో నిర్ణీత కాల పరిమితిని అనుసరించి జరిగే ఎన్నికల ప్రక్రియను సాధారణ ఎన్నికలు అంటారు.
* **<u>మధ్యంతర ఎన్నికలు</u>** :– రెండు సాధారణ ఎన్నికల మధ్య రాష్ట్రపతిచే అనివార్య కారణాల వల్ల లోక్‌సభను, గవర్నర్‌చే విధానసభను రద్దు పరిస్తే ఆరు నెలలలోపు జరిపే ఎన్నికలను మధ్యంతర ఎన్నికలు అంటారు.
* **<u>ఉప ఎన్నికలు:</u>** ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధి తన పదవికి రాజీనామ చేసినను, అనుకోకుండా చనిపోయినపుడు, ఏదైన కారణంచే అనర్హత పొందినప్పుడు ఆ పదవి ఖాళీ అవుతుంది. దానిని నింపడానికి కమీషన్ మరల ఎన్నికలు నిర్వహిస్తుంది. దీనినే ఉపఎన్నికలు అంటారు.
* **<u>రాష్ట్ర శాసనసభకు, లోక్‌సభకు పోటీ చేయడానికి అర్హతలు</u>** :– అభ్యర్థికి 25 సం॥రాలు వయస్సుకలిగి ఓటర్ల జాబితాలో పేరు నమోదై ఉండాలి.

* ఎన్నికలలో ఓటర్లని ఆకర్షించటం అధిక ధనాన్ని ఖర్చు చేయడం మొదలగు అనుచిత వ్యవహారం జరిగిన సందర్భాలలో అభ్యర్థి ఎన్నికను రద్దు చేయవచ్చు.
* ఎన్నికల కార్యక్రమాల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించాక ప్రతి నియోజక వర్గంలో ఒక రిటర్నింగ్ అధికారిని నియమిస్తారు. ఎన్నికలలో పోటీ చేసేవారు నామ ప్రతిపాదన పత్రాలను సమర్పిస్తారు. వీటిని రిటర్నింగ్ అధికారి పరిశీలించి తుది జాబితా విడుదల చేస్తారు.
* నిర్ణీత గడువు లోపల నామ ప్రతిపాదన పత్రాలను ఉపసంహరించవచ్చు. అభ్యర్థులకు కొన్ని గుర్తులను కేటాయిస్తారు. బ్యాలట్ పత్రాలలో అభ్యర్థుల పేర్లు మరియు గుర్తులు ఉంటాయి.
* జిల్లా అధికారులు పోలింగ్ కేంద్రాలను నెలకొల్పి ప్రతిదానిలో ఒక ప్రిసైడింగ్ అధికారిని, పోలింగ్ అధికారులను నియమిస్తారు.
* అభ్యర్థుల తరపున కొందరు పోలింగ్ ఏజెంట్లు ఉంటారు.
* పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ పత్రాలున్న పెట్టలకు సీలువేసి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలిస్తారు..
* లెక్కింపు ద్వారా అధ్యధిక ఓట్లు సంపాదించిన అభ్యర్థిని ఎన్నిక అయినట్లు ప్రకటిస్తారు. ఈ విధంగా ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది.
* ఎన్నికలు సజావుగా సాగడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలు అనుసరించాలి.
* లంచం లేదా బహుమతులు ఇవ్వడం, ఓటర్లని ప్రభావితం చేసే వాగ్దానాలు చేయటం, ఎన్నిక కావడానికి కులం పేరుతో తెగ పేరుతో ఓట్లు అర్థించటం, పోలింగ్ కేంద్రాలకు ఓటర్లని తీసుకొని రావడానికి వాహనాలను ఏర్పాటు చేయటం ఎక్కువ ధనాన్ని ఖర్చు చేయటం మొ।। అనుచిత ప్రవర్తనలు.
* ఈ మధ్యకాలంలో ఎన్నికలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా జరుగుతున్నాయి. (EVM)

<u>బిట్స్</u>

1. ఏ రోజున జాతీయ ఓటర్ల దినం జరుపుకొంటున్నాం ( )

   ఎ) జనవరి 25 బి) జనవరి 26 సి) డిసెంబర్ 25 డి) ఏదీకాదు

2. ఎన్నికల సంఘం ఎప్పటి నుండి ప్రారంభించబడింది. ( )

   ఎ) 25 జనవరి 1950 బి) 26 జనవరి 1949

   సి) 25 ఫిబ్రవరి 1950 డి) 1948 జనవరి 25

3. రాష్ట్ర ఎన్నికల అధికారిని ఎవరు నియమిస్తారు. ( )

   ఎ) రాష్ట్రపతి బి) గవర్నర్ సి) ముఖ్యమంత్రి డి) ప్రధానమంత్రి

4. మొదటి సాధారణ ఎన్నికలు ఎప్పుడు జరిగాయి. ? ( )

   ఎ) 1951-52 బి) 1952-53 సి) 1950-51 డి) 1953-54

5. నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు నిర్వహించేది ఎవరు ( )

   ఎ) రిటర్నింగ్ అధికారి బి) పోలింగ్ అధికారి సి) ఒ.పి.ఒ డి) ఎ మరియు బి

6. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఎవరు? ( )

ఎ) భన్వర్‌లాల్ బి) రాజేష్‌తివారి సి) యన్.రమేష్‌కుమార్ డి) సుకుమార్

7. నోటా ఏ సాధారణ ఎన్నికలలో నుండి అమలులోకి వచ్చింది. ( )

ఎ) 2009 బి) 2014 సి) 2004 డి) 1985

8. ఓటు వేయుటకు కావలసిన కనీస వయస్సు ( )

ఎ) 21 బి) 18 సి) 15 డి) 17

9. రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏ రకమైనది. ( )

ఎ) ప్రత్యక్ష ఎన్నిక బి) పరోక్ష ఎన్నిక సి) ఎ మరియు బి డి) ఏదికాదు

10. ఏ సవరణ ద్వారా ఏ సం॥లో, 18 సం॥ దాటిన వారికి సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు ఇవ్వడం జరుగుతుంది. ( )

ఎ) 62 సవరణ ద్వారా 1988 బి) 63 సవరణ ద్వారా 1988

సి) 64 సవరణ ద్వారా 1998 డి) 65 సవరణ ద్వారా 1998

1) ఎ మాత్రమే బి) బి మాత్రమే సి) డి మాత్రమే 4) సి మాత్రమే

11. ఎలక్షన్ కమీషన్ ఏ సం॥ నుంచి అమల్లోకి వచ్చింది.

1) 1950 జనవరి 25 2) 1949 జనవరి 26 3) 1950 ఫిబ్రవరి 25) ఏదీకాదు

12. ప్రస్తుతము భారతదేశ ప్రధాన ఎలక్షన్ కమీషనర్

1) ఓ ప్రకాష్ రావత్ 2) టి.యన్.శేషన్ 3) త్రివేది 4) యన్.జైదీ

13. ప్రధాన ఎన్నికల కమీషనర్ యొక్క పదవికాలం

1) 5 సం॥ 2) 6 సం॥ లేదా 65 సం॥ వరకు 3) 7 సం॥ 4) 8 సం॥

14. "ఎలక్టోరోల్స్" అనగా

1) ఓటర్ల జాబితా 2) రిజిష్టర్ అయిన ఓటర్లు 3) ప్రజలు మొత్తం 4) ప్రభుత్వోద్యోగులు

15. పార్టీ గుర్తులు కేటాయించునది.

1) ఎలక్షన్ కమీషన్ 2) ఆర్థిక సంఘం 3) ప్రణాళిక సంఘం 4) సి.బి.ఐ

16. ఎలక్షన్ సంఘం మరియు దాని యొక్క విధులు గురించి తెలియజేయు ఆర్టికల్

1) 321 2) 322 3) 323 4) 324

17. పోలింగ్ కేంద్రానికి అధికారి

1) ప్రిసైడింగ్ ఆఫీసర్ 2) అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ 3) పోలింగ్ క్లర్క్ 4) రూట్ ఆఫీసర్

18. క్రింది వాటిలో పోలింగ్ రోజు ఏమి పంపిణీ చెయ్యకూడదు.

1) స్వీట్స్ 2) పాలు 3) ఆల్కహాల్ 4) పైవి ఏవికావు

19. సార్వత్రిక వయోజన ఓటు హక్కు అనగా.

1) రైట్ టు ఎడ్యుకేషన్ 2) రైట్ టు ఓట్ 3) రైట్ టు ఫ్రీడమ్ 4) రైట్ టు లైఫ్

# 13. భారత రాజ్యాంగము

* వలస పాలన నుంచి భారతదేశం విముక్తి పొంది మనం నమ్మిన మౌలిక సుత్రాలను, దేశాన్ని పరిపాలించే విధానాలను భారత రాజ్యాంగంలో పొందుపర్చారు.
* రాజ్యాంగము అన్నది దేశాన్ని ఎలా పరిపాలించాలి - చట్టాలు ఎలా చేయాలి. వాటిని ఎలా మార్చాలి ప్రభుత్వం ఎలా ఏర్పడుతుంది? అన్న నిబంధనలతో కూడి ఉంటుంది.
* రాజ్యాంగం అంటే ఒక రాజ్యంలోని ప్రభుత్వం, పౌరసంక్షేమం కోసం తన విధులను ఎలా నిర్వర్తించాలో తెలియచేసే ఒక ప్రత్యేక శాసనం.
* భారతదేశంలో వివిధరకాల ప్రజలు మెరుగైన సమాజాన్ని కోరుతూ చేసిన పోరాటాలు రాజ్యాంగ నిర్మాణానికి స్ఫూర్తినిచ్చాయి.

ఫ్రెంచి విప్లవ ఆదర్శాలలో, బ్రిటన్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, అమెరికాలో హక్కుల చట్టంలో అనేకమంది ప్రేరణ పొందారు.

* బ్రిటీషువాళ్ళు భారతదేశంలో ప్రజాస్వామిక పాలనకు కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఎన్నికలలో కొన్ని వర్గాల ప్రజలు మాత్రమే ఓటు వేయగలిగేవాళ్ళు.
* వలస చట్టాల నుండి అనేక విధానాలను భారతరాజ్యాంగం తనకు అనువుగా మలుచుకుంది
* స్వాతంత్ర్య రాకముందే 1928లో మోతీలాల్ నెహ్రూ, భారత జాతీయ కాంగ్రెసులోని మరో 8 మంది కలిసి భారతదేశ రాజ్యాంగాన్ని రాశారు.
* రాష్ట్రాలశాసన సభలకు, మంత్రి వర్గాలకు బ్రిటీషు ఇండియా అంతట 1937లో ఎన్నికలు జరిగాయి.
* రాజ్యాంగసభకు 1946 జులైలో ఎన్నికలు జరిగాయి. భారతరాజ్యాంగ సభలో 299 సభ్యులున్నారు.
* ఈ సభ 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. ప్రతి సంవత్సరం జనవరి 26 గణతంత్రదినం జరుపుకుంటాం. (నవంబర్26-రాజ్యాంగ దినోత్సవం) భారత రాజ్యాంగాన్ని రచించటానికి 2సం॥ల 11 నెలలు 18 రోజులు పట్టింది.
* భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ గారు "ఉద్దేశాల తీర్మానం" ప్రతిపాదించారు.
* మహాత్మ గాంధీ రాజ్యాంగ సభలో సభ్యుడు కాదు.
* డా॥ బి.ఆర్. అంబేద్కర్ చైర్మన్‌గా ఏర్పడిన డ్రాఫ్టింగ్ కమిటీ రాజ్యాంగ ముసాయిదా ప్రతిని తయారు చేసింది
* 3సం॥రాల కాలంలో 114 రోజులపాటు చర్చలు జరిపారు. రాజ్యాంగ సభలో మాట్లాడిన ప్రతిమాటను నమోదు చేసి భద్రపరిచారు. వీటిని రాజ్యాంగసభ చర్చలు అంటారు.
* రాజ్యాంగ ఉద్ధేశాలను, మౌళిక సూత్రాలను పీఠక తెలియచేస్తుంది.
* "భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని గణతంత్రగా ఏర్పాటు చేయటానికి తీర్మానించి దేశ

ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత, సౌభ్రాతృత్వం ఇస్తూ మాకు మేము ఈ రాజ్యాంగాన్ని ఇచ్చుకుంటున్నాం" అని పీఠికలో పొందుపరచబడి ఉంది.

* **భారత రాజ్యాంగ విలువలు :- సార్వభౌమాధికారం** : అంతర్గత, విదేశీ వ్యవహారాలన్నింటిలో నిర్ణయాలు తీసుకోవటానికి చట్టాలు చేయటానికి భారతదేశానికి పూర్తి హక్కు ఉంటుంది.

  **గణతంత్రం** :- ఎన్నికైన వ్యక్తి దేశాధినేత అవుతాడు. అంతేకాని రాజ్యాలలో మాదిరి వారసత్వంగా అధికారం రాదు. సామాన్య మానవుడు కూడా రాష్ట్రపతి పదవికి పోటీ చేయవచ్చు.

  **సామ్యవాదం** : తమ పని ద్వారా ప్రజలందరూ సంపదను సృష్టిస్తారా. దానిని ఆందరూ సమానంగా పంచుకోవాలి.

  **లౌకికతత్వం:-** ఏ మత ఆధారంగా ప్రభుత్వం నడవదు. ఏ మతాన్ని అనుసరించటానికైనా ప్రతి ఒక్కపౌరునికి హక్కు వుంటుంది.

  **ప్రజాస్వామ్యం** :- పౌరులందరికీ సమాన రాజకీయ హక్కులు ఉండే ప్రభుత్వ విధానం. ప్రజలు తమ ప్రతినిధులను **ఎన్ను కొంటారు**. ప్రజా **ప్రతి నిధులు** ప్రజలకు జవాబుదారీగా ఉంటారు.

  **న్యాయం:-** ప్రతిపౌరునికి వారికి చెందింది దక్కాలి. వారికి ఏం చెందాలి అనేది నిర్ణయించటంలో వాళ్ళ పుట్టుక నమ్మకాలు సంపద హోదాలను బట్టి వివక్షత చూపించారు.

  **సమానత్వం :-** రాజ్యాంగం అన్ని అంశాలలో సమానత ఇవ్వడం లేదు, కానీ అందరికీ ఒకే హోదా ఉండేలా చూస్తుంది. ప్రతి ఒక్కరికీ ఒకే చట్టాలు వర్తిస్తాయి.

  **స్వేచ్ఛ** :- పౌరులు వాళ్ళు ఆలోచించే దానిమీద అనుసరించే మతం, తమ భావాలను వ్యక్త పరిచేవిధానం. భావాలను చర్యలలో చేపట్టడం. అందరికీ స్వేచ్ఛ ఉంటుంది. కారణాలు లేకుండా నియంత్రణ ఉండదు.

  **సౌభ్రాతృత్వం :-** ప్రజలందరి మధ్య ఐక్య సోదర భావాన్ని పెంపొందించాలి. తోటి పౌరులను పరాయి వారిగా భావించకుండా, వారిని తక్కువ చేయకుండా ఉండాలి.

* రాజ్యాంగం పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని మనకు ఇచ్చింది.
  ప్రజా ప్రతినిధులతో కూడిన పార్లమెంట్ చట్టాలు చేస్తుంది.
* పరిపాలనను ప్రధానమంత్రి నేతృత్వంలోని మంత్రి వర్గం చేబడుతుంది.
* కేంద్ర ప్రభుత్వంలో లోక్‌సభ, రాజ్యసభ అని రెండు సభలు ఉంటాయి.
* మన దేశంలో ప్రజాస్వామ్యం 3 అంచెలలో వుంది.
  దేశస్థాయిలో పార్లమెంట్, రాష్ట్రాలస్థాయిలో రాష్ట్ర శాసనసభలు జిల్లా స్థాయిలో పంచాయితీ రాజ్‌వ్యవస్థ అనే స్థానిక ప్రభుత్వం ఉన్నాయి.
* రాజ్యాంగం అన్నది మారుతూ సజీవంగా ఉండే పత్రం.
* 2011 వరకు మన రాజ్యాంగానికి 97 సవరణలు చేశారు.

## ఫ్లో చార్టు

### భారత రాజ్యాంగము

- భారత రాజ్యాంగ తయారీ
  - రాజ్యాంగ సభ
    - కలలు, వాగ్దానాలు
- రాజ్యాంగ పీఠక
  - సర్వసత్తాక
  - సామ్యవాద
  - లౌకిక
  - ప్రజాస్వామ్య
  - గణతంత్ర
  - న్యాయం
  - సమానత్వం
  - స్వేచ్ఛ
  - సౌభ్రాతృత్వం
- ప్రభుత్వ వ్యవస్థ
  - 1) పార్లమెంటరీ తరహా ప్రభుత్వం
  - 2) సమాఖ్య వ్యవస్థ
  - 3) 3 అంచెల ప్రజాస్వామ్యము
  - 4. ఎ) స్వతంత్ర న్యాయవ్యవస్థ
    - బి) కాగ్
    - సి) ఎన్నికల సంఘం
    - డి) రాజ్యాంగ సవరణలు

1. క్రింది వానిలో సరియైన వాక్యాన్ని గుర్తించండి.

   ఎ) భారతదేశానికి తొలి చిత్తు రాజ్యాంగాన్ని 1928 సం॥ మోతీలాల్ నెహ్రూ మరియు 8 మంది వ్యక్తులు కలిసి రాయడం జరిగింది.

   బి) భారతరాజ్యాంగ పరిషత్తుకు మొదటిసారిగా ఎన్నికలు 1946 సం॥ జులై జరిగినాయి.

   సి) 1949, నవంబరు 26 అమల్లోకి వచ్చింది.

   డి) 1950, జనవరి 26, ఆమోదించబడింది.

   1) ఎ, బి సరైనవి  2) సి, డి సరైనవి  3) బి, సి సరైనవి  డి) ఎ,డి సరైనవి

2. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము.

   ఎ) ఉద్దేశాల తీర్మానం ప్రతిపాదన – నెహ్రు

   బి) భారతదేశానికి మొదటి ప్రధాని – నెహ్రు

   సి) డ్రాఫ్టింగ్ కమిటి ఛైర్మన్ – అంబేద్కర్

   డి) రాజ్యాంగ సభకు అధ్యక్షులు – బాబు రాజేంద్ర ప్రసాద్

   1) ఎ మరియు బి  2) బి మరియు డి  3) ఎ, బి, సి  4) ఎ, బి, సి, డి

3. సరికానిది గుర్తించండి.

   ఎ) సంపదను ప్రజలు అందరికి సమానంగా పంపిణీ చేయుట – సామ్యవాదం

   బి) చట్టం ముందు అందరూ సమానులే – సమానత్వం

   సి) ప్రజలు అందరి మధ్య సోదర భావాన్ని పెంపొందించుట – సౌభ్రాతృత్వం

   డి) రాజ్యాంగ ఉద్దేశాలను, మౌళిక సూత్రాలను – ఆదేశ సూత్రాలు

   1) ఎ మరియు బి 2) సి మరియు డి  3) డి మాత్రమే 4) సి మాత్రమే

4. క్రింది వానిలో సరియైనది ఏది.

1. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సామ్యవాద, గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య సర్వసత్తాక

2. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర సామ్యవాద

3. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర సామ్యవాద.

4. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర

5. 2011 సం॥ వరకు ఎన్ని రాజ్యాంగ సవరణలు చేశారు.

1. 95 2. 96 3. 97 4. 98

6. మన దేశంలో ఎన్ని అంచెల వ్యవస్థ అమల్లో వున్నది (పంచాయితి రాజ్ వ్యవస్థకు సంబంధించి)

1. 2 అంచెల వ్యవస్థ 2. 3 అంచెల వ్యవస్థ

3. 4 అంచెల వ్యవస్థ 4. 5 అంచెల వ్యవస్థ

7. ప్రాథమిక హక్కులను ఏ రాజ్యాంగ నుండి గ్రహించాడు.

1. అమెరికా 2. రష్యా 3. బ్రిటన్ 4. ఫ్రాన్సు

8. క్రింది వాటిని సరిగా జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. ఆహారం శాఖ | ( ) | ఎ) జాన్ ముథాయ్ |
| 2. ఆర్థిక శాఖ | ( ) | బి) జగ్ జీవన్‌రాం |
| 3. ఆరోగ్య శాఖ | ( ) | సి) అమృత్‌కౌర్ |
| 4. కార్మిక శాఖ | ( ) | డి) దౌలత్‌రాం |

1) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి 2) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి

3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి

9. రాజ్యాంగము అనగా

ఎ) హక్కులకు సంబంధించినది బి) వివిధ నియమ నిబంధనల గురించి తెలుపుతుంది.

సి) పౌరుల విధులను తెలియచేస్తుంది డి) ప్రభుత్వ పాలనా వ్యవస్థను తెలియజేస్తుంది.

1) ఎ,బి,సి,డి సరైనవి 2) ఎ, సి లు సరైనది

3) డి మాత్రమే సరైనవి 4) ఎ మాత్రమే సరైనది

10. స్వాతంత్ర్యం వచిట్చన సందర్భములో, భారతదేశం ఏ రకమైన భిన్నత్వం కలిగివుంది.

1) పేద మరియు ధనిక 2) కుల విభేదాలు 3) లింగ వివక్షత 4) పై వన్నీ

11. జాతీయ ఉద్యమం దేనిని అంతం పలకాలని కోరుకున్నది.

1) ప్రజాసామ్యం 2) అసమానతలు 3) ఇంగ్లీషు విద్య 4) ఏది కాదు

12. సార్వత్రిక వయోజన ఓటు హక్కు అనగా

1) వయోజనులకు 2) వయోజన విద్య 3) ఉద్యోగులు దరఖాస్తు

4) 18 సం॥ దాటిన వారందరికి ఇచ్చే ఓటు హక్కును తెలుపుతుంది.

13. రాజ్యాంగాన్ని రచించినది ఎవరు.

1) ఎన్నికోబడిన రాజ్యాంగ సభ సభ్యులు 2) బ్రిటిష్ ప్రభుత్వం

3) జాతీయ నాయకులు 4) రాచరిక వాదులు

14. రాజ్యాంగ సభకు ఎన్నికలు జరిగిన సం॥
1) 1946 జులై 2) 1947 జులై 3) 1948 జులై 4) 1949 జులై
15. "రాజ్యాంగ సభ" మొదటి సమావేశం జరిగిన సం॥
1) 1946 జులై 2) 1946 డిసెంబరు 3) 1946 జనవరి 4) 1928 జులై
16. రాజ్యాంగ సభలోని సభ్యులు సంఖ్య
1) 199 2) 299 3) 399 4) 189
17. 1947 సం॥లో భారతదేశ విభజన తరువాత కొత్తగా ఏర్పడిన దేశం ఏది.
1) బంగ్లాదేశ్ 2) పాకిస్థాన్ 3) శ్రీలంక 4) ఏదికాదు
18. తొలి భారత రాజ్యాంగాన్ని ఏ సం॥ రచించారు.
1) 1929 2) 1928 3) 1930 4) 1931
19. భారత రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది.
1) 1950 నవంబరు 26 2) 1950 జనవరి 26 3) 1947 ఆగష్టు 15 4) 1949, నవంబర్ 26
20. భారత జాతీయ కాంగ్రెసు లాంహోర్ సమావేశం ఎప్పుడు జరిగింది.
1) 1931 2) 1929 3) 1926 4) 1928
21. 2011 సం॥ వరకు భారత రాజ్యాంగాన్ని ఎన్నిసార్లు సవరించారు.
1) 87 2) 97 3) 107 4) 77
22. ఈ రోజు వరకు భారత రాజ్యాంగాన్ని ఎన్ని సార్లు సవరించారు.
1) 110 2) 101 3) 120 4) 102
23. రాజ్యాంగం ప్రకారం దేశాధినేత ఎవరు.
1) ప్రధాన మంత్రి 2) రాష్ట్రపతి 3) గవర్నర్ 4) ఉపరాష్ట్రపతి
24. ప్రాథమిక హక్కులకు ఎవరు రక్షణ కల్పిస్తారు.
1) పార్లమెంట్ 2) రాష్ట్రపతి 3) సుప్రీం కోర్టు 4) ఏదికాదు
25. రాజ్యాంగ దినోత్సవం ఏ రోజున జరుపుకుంటారు.
1) నవంబరు 26 2) జనవరి 26 3) ఆగష్టు 15 4) ఏదికాదు
26. ఎలాంటి ప్రభుత్వం భారతదేశంలో నెలకొని వున్నది.
1) రాచరికం 2) నియంతృత్వం 3) ప్రజాస్వామ్యం 4) కమ్యూనిస్టు
27. క్రింది వానిలో సరియైనది గుర్తించుము.
1) రాజ్యాంగము ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంబంధాలను తెలుపుతుంది.
2) ప్రజాస్వామ్య రాజ్యాలు అన్నీ రాజ్యాంగాలను కలిగివున్నాయి.
3) విభిన్న లక్షణాలను కలిగియున్న భారతదేశంలో రాజ్యాంగం రచించటం అంత సులభమైన ప్రక్రియ కాదు.
4) పైవన్నీ.

# 14. పార్లమెంటు - కేంద్ర ప్రభుత్వం

* భారతదేశంలో ప్రభుత్వ స్వరూపం - పార్లమెంటరీ ప్రభుత్వం.
* రాజ్యాంగము దేశ పరిపాలనకు పార్లమెంటరీ తరహా విధానాన్ని రూపొందించింది. చట్టాలు చేసే అత్యున్నత సంస్థ పార్లమెంటు.
* లోక్‌సభ టీవి ఛానల్ కొత్త ఢిల్లీలో పార్లమెంట్ భవనంలో సమావేశాల సమయంలో జరిగే చర్చలను ఇది ప్రసారం చేస్తుంది.
* 1986లో జాతీయ విద్యా విధానాన్ని పార్లమెంట్ రూపొందించింది.
* 2009లో పార్లమెంటు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యకు బాలల హక్కు అనే చట్టాన్ని చేసింది.
* పార్లమెంటులో 2 సభలు ఉన్నాయి. అవి రాజ్యసభ, లోక్‌సభ.
* పార్లమెంట్ అనగా రాష్ట్రపతి, లోక్‌సభ మరియు రాజ్యసభ.
* రాజ్యసభలో 250 మంది సభ్యులు ఉంటారు.

  238 మంది ఎన్నికద్వారా, 12 మంది నామినేటెడ్ సభ్యులు కలరు.
* లోక్‌సభలో 545 మంది సభ్యులు ఉంటారు. వారిలో ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు నామినేటెడ్ సభ్యులు ఉంటారు. లోక్‌సభకు 5సం॥కు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి.
* ఇప్పటి వరకు మన దేశంలో 16 సాధారణ ఎన్నికలు జరిగాయి.
* మొదటి సాధారణ ఎన్నికలు 1951-1952లో జరిగాయి.
* 15వ లోక్‌సభ ఎన్నికలు 2009లో జరిగాయి, 16వ లోక్‌సభ ఎన్నికలు - 2014 సం॥ జరిగాయి.
* రాజ్యాంగం ప్రకారం లోక్‌సభకు అత్యున్నత అధికారాలు ఉన్నాయి.
* ఏ సాధారణ చట్టమైనా ఉభయ సభలు ఆమోదించాలి. రెండు సభలు మధ్య తేడా ఉన్నప్పుడు అంతిమ నిర్ణయాన్ని ఉభయసభల ఉమ్మడి సమావేశంలో తీసుకుంటారు.
* ఆర్థిక విషయంలో లోక్‌సభకు ఎక్కువ అధికారాలు ఉన్నాయి. బడ్జెట్ వంటి ఆర్థిక బిల్లులను ముందుగా లోక్‌సభలో ప్రవేశపెట్టాలి.
* మంత్రి మండలిని లోక్‌సభ నియంత్రిస్తుంది.
* మంత్రివర్గం పట్ల లోక్‌సభలో అధిక శాతం సభ్యులు అవిశ్వాసాన్ని ప్రకటిస్తే ప్రధాన మంత్రితో సహా మంత్రులందరూ రాజీనామా చేయాల్సిందే.
* రాజ్యసభ సభ్యులను రాష్ట్ర శాసనసభ సభ్యులు ఎన్నుకుంటారు.
* అన్ని రాష్ట్రాల శాసన సభ్యులు, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
* పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
* లోక్‌సభలో మెజారిటీ సీట్లు గెలుచుకున్న. ఒక పార్టీ లేదా పలు పార్టీల నేతను రాష్ట్రపతి ఆహ్వానించి

ప్రధాన మంత్రిగా నియమిస్తారు.

* ప్రధాన మంత్రిని లోక్ సభ సభ్యులు ఎన్నుకుంటారు.

* **<u>కేంద్ర జాబితా :-</u>** కేంద్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు మాత్రమే చట్టాలు చేయగలుగుతుంది. దేశం అంతటా ఆ చట్టాలు పనిచేస్తాయి.

  ఉదా :- దేశ రక్షణ, సైన్యం, బ్యాంకింగ్, రైల్వేలు, టెనిఫోన్ మరియు పోస్టల్. కరెన్సీ ముద్రించటం.

  **<u>రాష్ట్ర జాబితా :-</u>** దీనిలోని అంశాలపై శాసనసభలు మాత్రమే చట్టాలు చేయగలవు. వివిధ రాష్ట్రాలకు వేరు వేరు చట్టాలు ఉంటాయి.

  ఉదా :- వ్యవసాయం, నీటిపారుదల, పోలీస్ ఆరోగ్యం, అమ్మక పన్ను

  **<u>ఉమ్మడి జాబితా</u>** :- పార్లమెంట్, రాష్ట్ర శాసన సభలు రెండు చట్టాలు చేయగల విషయాలు

  ఉదా :- విద్య విధానం, పరిశ్రమలు, విద్యుత్, కార్మికులు

* ప్రభుత్వంలోని కార్యనిర్వాహక వర్గంగా మంత్రివర్గం పనిచేస్తుంది. చట్టాలకు అనుగుణంగా దేశాన్ని పరిపాలిస్తుంది.

* ఒక్కొక్క రంగానికి ఒక మంత్రి నేతృత్వంలో మంత్రిత్వశాఖ ఉంటుంది.

* మంత్రి మండలి, మరియు ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వాన్ని నడిపే బాధ్యతను చేపడతారు.

* ప్రధానమంత్రి అన్ని మంత్రిత్వ శాఖలకు బాధ్యత వహిస్తారు.

* ప్రభుత్వ పరిపాలన అంగాలు 3 - అవి

  1) శాసననిర్మాణశాఖ (చట్టాలును రూపొందిస్తుంది)

  2) కార్యనిర్వహణశాఖ (చట్టాలను అమలు పరుస్తుంది)

  3) న్యాయశాఖ (పై రెండు రాజ్యాంగానికి లోబడి వున్నది, లేనిది గమనిస్తు ఉంటుంది).

**<u>బిట్స్</u>**

1. క్రింది వానిలో సరికానిది గుర్తించుము.

   ఎ) 1986 సం॥ నూతన జాతీయ విద్యావిద్యానము రూపొందించటం జరిగింది.

   బి) 2009 సం॥ ఉచిత నిర్భంద ప్రాథమిక విద్య హక్కు చట్టం చేశారు.

   సి) 16వ లోక్‌సభకు ఎన్నికలు జరిగిన సం॥ -2015 సం॥

   డి) మొదటిసారిగా సాధారణ ఎన్నికలు జరిగిన సం॥ 1951-1952

   1) ఎ, బి, సి   2) ఎ, బి, సి, డి   3) సి మాత్రమే 4) డి మాత్రమే

2. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము.

   ఎ) మంత్రి మండలిని లోక్‌సభ నియంత్రిస్తుంది.

   బి) ఆర్థికమైన విషయాలలో లోక్‌సభకు ఎక్కువ అధికారాలు వున్నాయి.

సి) రాజ్యసభలో సభ్యులు సంఖ్య - 250

డి) లోక్ సభలో సభ్యులు సంఖ్య - 545

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ మాత్రమే 4) ఎ, బి, సి, డి

3. కేంద్ర జాబితాకు సంబంధించనది

ఎ) కరెన్సీ ముద్రించటం బి) దేశరక్షణ

సి) రైల్వేలు డి) ఆరోగ్యం

1) ఎ మరియు సి 2) డి మరియు బి 3) డి సంబంధము లేదు 4) బి, సంబంధము లేదు.

4. రాష్ట్ర జాబితాకు సంబంధించినది.

ఎ) కార్మికులు బి) పరిశ్రమలు

సి) నీటి పారుదల డి) విద్యుత్

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి 3) సి, సంబంధించినది 4) డి, సంబంధించినది.

5. ఉమ్మడి జాబితాకు సంబంధించనది

ఎ) విద్య బి) ఫ్యాక్టరీలు

సి) వ్యవసాయం డి) పోలీస్

1) సి మరియు డి 2) బి మరియు సి 3) ఎ మరియు డి 4) బి మరియు డి

6. రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియలో పాల్గొనని వారు

ఎ) లోక్‌సభ సభ్యులు బి) రాజ్యసభ సభ్యులు

సి) రాష్ట్రాల శాసన సభ్యులు డి) స్థాయి సంఘ సభ్యులు

1) డి 2) బి 3) సి 4) ఎ

7. క్రింది వానిలో సరికాని జత ఏది.

1. లోక్‌సభ సభ్యులు - ప్రధాన మంత్రి ఎన్నిక

2. లోక్‌సభ సభ్యులు - రాజ్యసభ సభ్యులు, శాసన సభ్యులు కలిసి - రాష్ట్రపతి ఎన్నిక

3. లోక్‌సభ సభ్యులు - రాజ్యసభ సభ్యులు కలిసి - ఉపరాష్ట్రపతి ఎన్నిక

4. లోక్‌సభ సభ్యులు - రాజ్యసభ సభ్యులు కలిసి - లోక్‌సభ స్పీకర్ ఎన్నిక

1) 1,2,3 2) 1 మరియు 4 3) 4వది 4) 3వది

8. పార్లమెంట్ జాతీయ విద్యా విధానమును ఏ సంవత్సరములో రూపొందించింది?

1) 1986 2) 1987 3) 1988 4) 1889

9. పార్లమెంట్ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టమును ఏ సంవత్సరములో రూపొందించింది?

1) 2007 2) 2008 3) 2009 4) 2010

10. పార్లమెంట్‌లో ఏ సభకు ఆర్థిక విషయములలో ఎక్కువ అధికారాలు ఉంటాయి?

1) రాజ్యసభ 2) లోక్‌సభ 3) విధాన సభ 4) విధాన పరిషత్

11. క్రింది వాటిలో ఏ సభ కేంద్ర మంత్రి వర్గాన్ని అదుపులో ఉంచుతుంది?

1) రాష్ట్ర విధాన సభ 2) విధాన పరిషత్ 3) రాజ్యసభ 4) లోక్‌సభ

12. లోక్‌సభకు ఎన్ని సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి?

1) 3 సం॥ 2) 4సం॥ 3) 5 సం॥ 4) 6సం॥

13. అత్యధిక లోక్‌సభ స్థానాలను కలిగి యున్న రాష్ట్రము!

1) తెలంగాణా 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) మేఘాలయ 4) అస్సామ్

14. మొత్తము 489 అభ్యర్థులు గెలిచినది.

1) మొదటి లోక్‌సభ 2) రెండవ లోక్ సభ 3) మూడవ లోక్ సభ 4) నాల్గవ లోక్‌సభ

15. విద్యా విధానమును రూపొందించుట వీరి బాధ్యత :-

1) కేంద్ర ప్రభుత్వము 2) రాష్ట్ర ప్రభుత్వము

3) మండల పరిషత్ 4) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వము

16. ప్రభుత్వములోని క్రింది అంగములలో చట్టములను తయారుచేసినది ఎవరు ?

1) న్యాయ వ్యవస్థ 2) శాసన నిర్మాణశాఖ 3) కార్యనిర్వాహక శాఖ 4) పంచాయితీ

17. E.V.M అనగా

1) ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ 2) ఎలక్ట్రానిక్ వోటింగ్ మొబైల్

3) ఎలక్ట్రానిక్ వోటింగ్ మెంబరు 4) ఎలక్ట్రానిక్ వెహికల్ మాస్టర్

18. ప్రస్తుత భారత దేశ ప్రధాన మంత్రి ఎవరు?

1) రాజీవ్‌గాంధీ 2) డాక్టర్ మన్మోహన్‌సింగ్ 3) నరేంద్రమోడి 4) సుష్మా స్వరాజ్

19. ప్రస్తుత భారతదేశ ఉపరాష్ట్రపతి ఎవరు?

1) యమ్.వెంకయ్య నాయుడు 2) షెకావత్ 3) కృష్ణకాంత్ 4) పి.వి. నరసింహారావు

20. రాజ్యసభ సభ్యులను ఎవరు ఎన్నుకొంటారు?

1) ప్రత్యక్షముగా ప్రజలు 2) రాష్ట్ర విధానసభ సభ్యులు 3) ప్రధాన మంత్రి 4) లోక్‌సభ సభ్యులు

21. పోలీసులు ఈ విభాగానికి చెందును?

1) కార్యనిర్వాహక శాఖ 2) శాసననిర్వాహక శాఖ 3) న్యాయ వ్యవస్థ 4) ప్రైవసీ

22. క్రింది వాటిలో ఉమ్మడి జాబితాలో లేనిది?

1) విద్యుత్ 2) కార్మికులు 3) నీటి పారుదల 4) పరిశ్రమలు

23. క్రింది వాటిలో సరైనది గుర్తించుము.

ఎ) రాజ్యాంగము అసెంబ్లీల అధికారమును నిర్వచించింది.

బి) ఎటువంటి పరిస్థితుల్లోను రాజ్యాంగమును మార్చలేము.

సి) విలువలు రాజ్యాంగములోని ప్రవేశికలో కలిసి ఉన్నాయి.

డి) కేంద్రం దేశము మొత్తానికి వర్తించే చట్టాలు రూపొందిస్తారు.

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) ఎ, డి

24. క్రింద ఇచ్చిన వాక్యములలో సరైన దానిని గుర్తించుము?

ఎ) సాధారణ చట్టములను రెండు సభలు ఆమోదించాలి.

బి) ఆర్థిక విషయాలలో లోక్‌సభకు ఎక్కువ అధికారాలు ఉన్నాయి.

సి) లోక్‌సభ క్యాబినేట్‌ను అదుపులో వుంచుతుంది.

డి) సాధారణ చట్టాలలో రాజ్యసభకు నిర్ణయాధికారం ఉంటుంది.

1) ఎ,బి,సి సరైనవి 2) బి,సి,డిలు సరైనవి

3) ఎ,బిలు మాత్రమే సరైనది 4) సి,డిలు మాత్రమే సరైనవి

25. భారత ఉపరాష్ట్రపతిని ఎన్నుకొనేది ఎవరు?

1) లోక్ సభ 2) రాజ్యసభ 3) గ్రామ పంచాయతీలు 4) లోక్ సభ మరియు రాజ్యసభ

26. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ను ఎవరు ఎన్నుకుంటారు?

1) అసెంబ్లీ సభ్యులు 2) విధాన పరిషత్ సభ్యులు

3) అసెంబ్లీ మరియు విధాన పరిషత్ సభ్యులు 4) గవర్నర్

27. అసెంబ్లీ సభ్యుని యొక్క కాల పరిమితి

1) 4 సంవత్సరాలు 2) 5 సంవత్సరాలు 3) 6 సంవత్సరాలు 4) 8 సంవత్సరాలు

# 15. చట్టం, న్యాయం- ఒక సన్నివేశ అధ్యాయనం

* రవి **ఇళ్ళ స్థలాల** వ్యాపారం చేస్తుంటాడు.
* సాంబ **సహకార** సంఘంలో నౌకరుగా పని చేస్తున్నాడు.
* ఎఫ్.ఐ.ఆర్ అనగా **తొలి సమాచార నివేదిక** పోలీసులకు ఫిర్యాదు చేయాలి అంటే ముందు ఎఫ్.ఐ.ఆర్ ఇవ్వాలి.
* పోలీసుల ముఖ్యమైన కర్తవ్యం. **నేరానికి సంబంధించి ఏ ఫిర్యాదునైనా విచారణ** చేయడం.
* పోలీసులు, చార్జ్‌షీటును న్యాయస్థానంలో దాఖలు చేస్తారు.
* నిందితుడు అనగా **నేరం మోపబడినవాడు.**
* చట్టాలని **ప్రభుత్వాలు** చేస్తాయి.
* చట్టాలను **కార్యనిర్వాహక** వర్గం అమలు చేస్తుంది.
* పోలీసు స్టేషన్ అధికారిని **ఎస్.హెచ్.ఓ** అంటారు.
* కేసు తీసుకోవడానికి ఎస్.హెచ్.ఓ తిరస్కరిస్తే నేరుగా **డియస్‌పి** లేదా **మేజిస్ట్రేటు** దగ్గరకు వెళ్ళి ఫిర్యాదు చేయవచ్చు.

**క్రిమినల్ నేరాలకు ఉదాహరణలు :**

* దొంగతనం, దోపిడి, కల్తీ, లంచాలు ఇవ్వడం, కల్తీమందుల తయారీ, వరకట్నం తీసికోవడం, హత్య, దాడిచేయడం.

**సివిల్ (పౌర) వివాదాలకు ఉదాహరణలు**

* భూమి, ఆస్తి, ఆదాయాలపై ప్రజల హక్కులు.

ప్రజల మధ్య ఉన్న సంబంధాలకు చెందినవి.

**పౌరచట్టం**: ఇది మరొక వ్యక్తి ఒప్పందాన్ని ఉల్లంఘించడం వలన ఒక వ్యక్తికి జరిగే నష్టానికి సంబంధించినది.

ఉదా :- అద్దె, సరకుల కొనుగోలు, విడాకులు.

* **క్రిమినల్** వివాదాలలో దోషులకు జైలు శిక్ష విధిస్తారు.
* **సివిల్** వివాదాలలో జైలు శిక్ష వేయక పోవచ్చు.
* క్రిమినల్ కేసులన్నింటిని పోలీసులు చేబడతారు. ఫిర్యాదు చేయనప్పటికి.
* బెయిలు మంజూరు చేయాలో లేదా నిరాకరించాలో **న్యాయమూర్తి** నిర్ణయిస్తాడు.
* బెయిల్ **నిందితుని** హక్కు. బెయిల్ పొందగలిగిన నేరాలలో యస్.హెచ్.ఒ మాత్రమే బెయిల్ మంజూరు చేస్తారు.
* న్యాయస్థానంలో ప్రభుత్వ న్యాయవాది **ప్రభుత్వ ప్రయోజనాలకు** ప్రతినిధిగా ఉంటాడు.
* **చట్టం** ముందు అందరూ **సమానులే** అని చట్టం చెబుతోంది.

* సాక్ష్యాల ఆధారంగా, నేరం ఆరోపించబడిన వ్యక్తి చట్ట ప్రకారం దోషో, కాదో **న్యాయమూర్తి** నిర్ణయిస్తాడు.
* రాజ్యాంగంలో ముఖ్యమైన అంశం **కార్యనిర్వాహక, న్యాయ, శాసన** అధికారాలను వేరు చేయడం.
* **న్యాయస్థానాలు** ప్రభుత్వ ఆధీనంలో లేవు.
* **ప్రభుత్వ న్యాయవాది** : 1. ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రతినిధి 2) విచారణలో ప్రభుత్వ న్యాయవాది పాత్ర ఏమి ఉండదు.
* ప్రభుత్వ తరుపున వాదనలు చేపడతారు.
* సాక్ష్యాలను, ఆధారాలను నిష్పక్షపాతంగా న్యాయస్థానం ముందు ఉంచుతాడు.
* పోలీసులు **న్యాయశాఖలో** భాగం కాదు. వాళ్ల **కార్యనిర్వాహక** శాఖకు చెందిన వాళ్ళు.
* రాష్ట్ర ప్రభుత్వంలోనని **హోం మంత్రిత్వ** శాఖ క్రింద పోలీసుశాఖ పనిచేస్తుంది.
* ఒక సారి నియమించిన తర్వాత **న్యాయమూర్తి** ని తొలగించడం చాలా కష్టం.

**అప్పీలు విధానం :**

* మన దేశంలో **మూడు** స్థాయిలలో న్యాయస్థానాలు ఉన్నాయి.
* ప్రతి రాష్ట్రంలో ఆ రాష్ట్రానికి అత్యున్నతమైన **హైకోర్టు** ఉంటుంది.
* ఆంధ్రప్రదేశ్ హైకోర్టు **హైదరాబాదులో** ఉంది.
* దేశంలో అత్యున్నతమైన సుప్రీం కోర్టు **కొత్త ఢిల్లీ** లో ఉంది.
* ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి **టి.బి.రాధాకృష్ణన్**
* ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి **దీపక్ మిశ్రా**
* **సుప్రీం** కోర్టు నిర్ణయాలను భారతదేశంలోని అన్ని కోర్టులు కట్టుబడి ఉండాలి.
* జిల్లా స్థాయిలో మరణ శిక్ష విధించే కోర్టు **సెషన్స్ కోర్టు.**
* మన దేశంలో **3 స్థాయిలో** న్యాయస్థానాలు ఉన్నాయి.

(స్థాయి-1) → సుప్రీం కోర్టు

(స్థాయి-2) → హై కోర్టు

(స్థాయి-3) → అధీన కోర్టులు

- సెషన్స్ కోర్టు (జిల్లా స్థాయిలో క్రిమినల్ కేసులు)
- జిల్లా కోర్టు (జిల్లా స్థాయిలో సివిల్ కేసులు)

డివిజన్ స్థాయి కోర్టు

అసిస్టెంట్ సెషన్స్ జడ్జి/ జుడీషియల్ మేజిస్ట్రేట్
(డివిజన్ స్థాయిలో క్రిమినల్ కేసులు)

జూనియర్ సివిల్ జడ్జి
(డివిజన్ స్థాయిలో సివిల్ కేసులు)

**ముఖ్యమైన భావనలు మరియు కీలక పదాలు**

* S.H.O - Station House Officer (పోలీస్ స్టేషన్ అధికారి)
* F.I.R - First information Report (తొలి సమాచార నివేదిక)
* నిందితుడు – నేరం మోపబడిన వాడు.
* నేరం – చట్ట వ్యతిరేక చర్య
* సమన్లు – కోర్టుకు హాజరు కమ్మని పంపే ఆర్డర్లు
* అప్పీలు – న్యాయం జరుపుమని పై కోర్టులో వేడుకోవడం.
* వాజ్యదారు – కోర్టులో కేసు వేసిన వారు
* ప్రభుత్వ న్యాయవాది – ప్రభుత్వం తరపున వాదించే వ్యక్తి
* మేజిస్ట్రేటు – న్యాయమూర్తి

**ప్రీవియస్ పేపర్స్ –2015**

1. * 'పోలీస్' ఈ విభాగానికి చెందిన వారు

1) కార్యనిర్వాహక వర్గం 2) శాసన నిర్వాహక వర్గం
3) న్యాయశాఖ 4) పైవన్నీ

**ప్రీవియస్ పేపర్స్ –2014**

2. * క్రింది వ్యాఖ్యలలో సరైనది కానిది ఏది?

1) ఎఫ్.ఐ.ఆర్ ను పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేస్తారు.
2) పోలీసులు అరెస్ట్ చేయడమంటే శిక్షంపబడటంతో సమానం.
3) హామీ ఆధారంగా బెయిల్ మంజూరు చేస్తారు.
4) దేశంలో అత్యున్నత కోర్టు సుప్రీం కోర్టు.

జ. పోలీస్‌లు అరెస్ట్ చేయడమంటే శిక్షింపబడటంతో సమానం.

**ప్రీవియస్ పేపర్స్ –2013**

3. * పోలీసులకు ఫిర్యాదు చేయాలంటే ముందుగా ఇది అవసరం.

1) పోలీసులకు కేసు గురించి బాగా అర్థం చేయాలి.
2) తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) ఇవ్వాల్సి వుంటుంది.
3) కేసును బాగా స్టడీ చేయాలి.
4) సాక్షులను సేకరించాలి.

జ. తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) ఇవ్వాల్సి ఉంటుంది.

1. * దొంగతనం, దోపిడి, కల్తీ, లంచాలు ఇవ్వడం, కల్తీ మందులు తయారు చేయడం వంటివి.

1) క్రిమినల్ నేరాలు   2) సివిల్ వివాదాలు

3) సివిల్ మరియు క్రిమినల్ నేరాలు   4) పైవేవి కావు

2. * ఎఫ్.ఐ.ఆర్ అనగా

1) తొలి ఆసక్తి నివేదిక   2) తొలి సమాచార నివేదిక

2) హైకోర్టు   4) సుప్రీం కోర్టు

3. "అతడు ఆటలో అంపైర్ వంటివాడు. అతను విచారణను నిష్పక్షపాతంగా, బహిరంగంగా నిర్వహిస్తాడు" క్రింది వారిలో సరియైన వారిని గుర్తించండి.

1) పబ్లిక్ ప్రాసిక్యూటర్   2) న్యాయవాది

3) న్యాయమూర్తి   4) న్యాయశాఖా మంత్రి

4. రాజ్యాంగంలో ముఖ్యమైన అంశం

1) కార్య నిర్వాహక శాఖ   2) శాసన నిర్మాణ శాఖ

3) కార్యనిర్వాహక, న్యాయ, శాసన అధికారాలను వేరు చేయడం.

4) పై వేవి సరికావు.

5. సుప్రీం కోర్టు ఏ నగరంలో కలదు

1) చెన్నై   2) హైదరాబాద్   3) కొత్త ఢిల్లీ   4) కోల్‌కత

6. ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి

1) జగదీశ్‌సింగ్ ఖేహర్   2) రంజన్ గొగాయ్

3) టి.రాధాకృష్ణన్   4) హెచ్.ఎల్.దత్తు

7. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

1) టి.రాధాకృష్ణన్   2) రమేష్ రంగనాథన్

3) కోకా సుబ్బారావు   4) కె.,జె.సేన్ గుప్తా

8. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి గవర్నర్

1) కె.రోశయ్య   2) ఇ.ఎస్.ఎల్. నరసింహన్

2) యన్.డి. తివారి   4) ఆర్. ఠాకూర్

9. సరియైన వాక్యము గుర్తించండి.

1) తొలి ముఖ్యమైన నివేదిక   2) స్టేట్ హౌజ్ ఆఫీసర్

3) ఐదు స్థాయిలలో న్యాయవ్యవస్థ   4) పై వేవి సరికావు

10. పోలీస్ స్టేషన్ అధికారిని క్రింద విధంగా పిలుస్తారు.

1) ఎస్.హెచ్.ఓ   2) డి.ఎస్.పి   3) మేజిస్ట్రేటు   4) ఎమ్.ఆర్.ఓ

11. కేసు తీసుకోవడానికి ఎస్.హెచ్.ఓ తిరస్కరిస్తే, ఫిర్యాదుదారు క్రింది వారికి ఫిర్యాదు చేయవచ్చు.

1) కలెక్టరు 2) జిల్లా రెవిన్యూ అధికారి   3) ఎస్.పి   4) డిఎస్‌పి (లేదా) మేజిస్ట్రేటు

12. క్రింది వానిలో సరియైనది

1) దొంగతనం, దోపిడి, కల్తీ, లంచాలు, కల్తీమందుల తయారీ వంటివి క్రిమినల్ నేరాలు.

2) భూమి, ఆస్తి, ఆదాయాలపై ప్రజల హక్కులు, ప్రజల మధ్య సంబంధాలు అనేవి సివిల్ వివిదాలు

3) ఒకటవ వాక్యం సరియైనది.

4) 1 మరియు 2 స్టేట్‌మెంట్‌ను సరియైనవే.

13. క్రింది వారిలో సివిల్ కేసు దాఖలు చేయునది.

1) ఒప్పంద ఉల్లంఘన వల్ల లేదా మోసం వలన నష్టపోయిన వ్యక్తి.

2) దోపిడికి గురైన వ్యక్తి 3) దాడికి గురైన వ్యక్తి 4) పై వేవి సరికావు

14. న్యాయస్థానంలో చార్జ్‌షీటు దాఖలు చేయునది.

1) న్యాయమూర్తి 2) పోలీసులు 3) కలెక్టర్ 4) నేరానికి గురైన వ్యక్తి

15. పోలీసులు క్రింది సందర్భములో చార్జ్‌షీటు దాఖలు చేస్తారు.

1) నిందితుడు నిర్ధోషి అని తెలిసినప్పుడు 2) నిందితుడు విడుదల సందర్భములో

3) నిందితుడు దోషి అని సాక్ష్యాలు ఉన్నప్పుడు 4) పైవేవి సరికావు

16. సివిల్ కేసులో ఈ క్రింది ఏ అంశాలు సరియైనవి.

1) ఇద్దరి వ్యక్తుల మధ్య ఒప్పంద ఉల్లంఘన 2) సివిల్ వివాదాలతో జైలు శిక్ష వేయకపోవచ్చు.

3) పై రెండు వాక్యములు అసత్యములు. 4) పై రెండు వాక్యములు సత్యమైనవి/సరియైనవి.

17. క్రింది వానిలో ఏది అసత్యము.

ఎ) నిందితుడు బెయిల్ పొందటానికి ఎటువంటి హామి ఇవ్వనవసరం లేదు.

బి) నిందితుడు ఆస్తి లేదా పుచీకత్తుగా నిలబడే వ్యక్తిని హామీగా చూపాలి.

సి) బెయిల్ నిందితుని హక్కు కాదు.

డి) బెయిల్ నిందితుని హక్కు.

1) ఎ మరియు సి 2) బి మరియు డి 3) ఎ మాత్రమే 4) సి మాత్రమే

18. బెయిల్ పొందగలిగిన నేరాలలో మాత్రమే బెయిలు మంజూరు చేయునది.

1) S.H.O 2) కలెక్టరు 3) R.D.O 4) D.S.P

19. క్రింది వానిలో సరికానిది.

1) ప్రభుత్వ న్యాయవాది ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రతినిది.

2) విచారణలో ప్రభుత్వ న్యాయవాది కీలక పాత్ర పోషిస్తాడు.

3) ప్రభుత్వ న్యాయవాది ప్రభుత్వం తరుపున వాదనలు చేపట్టాలి.

4) ప్రభుత్వ న్యాయవాది సాక్షులను, ఆధారాలను నిష్పక్షపాతంగా న్యాయస్థానం ముందు ఉంచుతాడు.

20. క్రింది వాటిలో సరియైన దానిని గుర్తించుము.

1) న్యాయమూర్తి ఆటలో అంపైర్ వంటివాడు.

2) వాది, ప్రతివాది రుజువులను న్యాయమూర్తి పరిశీలిస్తాడు.

3) నిందితుడు చట్టం ప్రకారం దోషికాదో న్యాయమూర్తి నిర్ణయించి నిందితుడు దోషి అయిన శిక్ష విధిస్తూ తీర్పు ఇస్తాడు.

4) పై 1,2 మరియు 3 వాక్యములు సత్యమైనవి.

21. క్రింది వాటిలో ఏది సత్యము.

1) న్యాయస్థానాలు ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తాయి.

2) న్యాయస్థానాలు ప్రభుత్వ ఆధీనంలో లేవు.

3) పై రెండు వాక్యములు అసత్యములు.

4) 2వ వాక్యము మాత్రమే సరియైనది.

22. పోలీసుశాఖ దీనికి చెందినది.

1) ఆర్థిక శాఖ   2) హోం మంత్రిత్వశాఖ 3) రక్షణశాఖ   4) రెవిన్యూశాఖ

23. ఒక సారి నియమించిన తర్వాత వీరిని తొలగించడం చాలా కష్టం.

1) న్యాయమూర్తి   2) S.H.O   3) D.S.P   4) S.P

24. మనదేశంలో ఎన్ని స్థాయిలలో న్యాయస్థానాలు ఉన్నాయి.

1) రెండు స్థాయిలు   2) 5 స్థాయిలు 3) నాల్గు స్థాయిలు   4) మూడు స్థాయిలు

25. క్రింది వాటిలో సరికానిది.

ఎ) జిల్లా స్థాయి - సెషన్స్ కోర్టు

బి) రాష్ట్ర స్థాయి - సెషన్స్ కోర్టు

సి) దేశం మొత్తం - సుప్రీం కోర్టు

డి) డివిజన్ స్థాయి - జిల్లా కోర్టు

1) బి మరియు డి   2) ఎ మరియు సి   3) బి మాత్రమే   4) డి మాత్రమే

26. క్రింది వాటిలో సరికానిది.

1) జ్యూడిషియల్ మెజిస్ట్రేటు తీర్పును, సెషన్స్ కోర్టు నిలుపుదల చేయలేదు.

2) సెషన్స్ కోర్టు తీర్పును, హైకోర్టులో అప్పీలు చేయలేరు.

3) హైకోర్టు తీర్పును, సుప్రీం కోర్టులో సవాలు చేయలేదు.

4) పై 1,2 మరియు 3 వాక్యములు అసత్యము

జ. 4

27. నిందితుడు అనగా

1) నేరం ఆరోపించబడిన వ్యక్తి   2) నేరం రుజువు చేయబడిన వ్యక్తి.

3) శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి.   4) శిక్షా కాలం పూర్తయిన వ్యక్తి.

# 16. జమీందారీ వ్యవస్థ రద్దు

* స్వాతంత్ర్యం వచ్చే నాటికి, గ్రామీణ జనాభాలో సగానికంటే ఎక్కువ మంది 55 శాతం, అంటే 18.6 కోట్ల జనాభా తీవ్ర పేదరికంలో ఉందని అంచనా.
* జమీందారీ వ్యవస్థను రద్దు చేసే చట్టాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 1950లలో చేశాయి.
* జమీందారుల భూములను 'ఖుద్‌కాస్త్' అంటారు.
* మద్రాసు ఎస్టేటు బిల్లు 1950లో అమలులోకి వచ్చింది.
* 1950 నాటికి ఆంధ్ర ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో ఉంది.
* తెలంగాణలో 1927లోనే వెట్టి చాకిరిని నిర్మూలిస్తూ చట్టం చేశారు.
* నిజాం యొక్క సొంత ఆస్తిగా ఉన్న జాగీరును సర్ఫ్-ఎ-ఖాస్ అని అంటారు.
* అన్ని రకాల కౌలు దారులకు రక్షణ కల్పిస్తూ ప్రఖ్యాత హైదరాబాదు కౌలు దారీ చట్టాన్ని 1950లో చేశారు.
* 1955లో హైదరాబాదు ఇనాం భూముల రద్దు చట్టాన్ని చేశారు.

<u>**భూదాన ఉద్యమం :**</u>

* భూదానం అంటే భూమి లేని వాళ్ళకి భూమి దానం ఇవ్వడం.
* సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే.
* 1951 ఏప్రిల్ 18న వినోబాభావే భూదాన ఉద్యమాన్ని ప్రారంభించాడు.
* వినోబాభావే నల్గొండ జిల్లాలోని పోచంపల్లికి పాదయాత్ర చేశాడు.
* భూదాన ఉద్యమంలో భాగంలో వెదిరె రామచంద్రారెడ్డి 250 ఎకరాలు దానంగా ఇచ్చాడు. భూమిని దానంగా పొందిన మొదటి వ్యక్తి మైసయ్య.
* వినోబాభావే దేశ వ్యాప్తంగా 44 లక్షల ఎకరాల భూమిని దానంగా పొందాడు.
* భూస్వామ్య వ్యవస్థ (అండ్) జమీందారీ వ్యవస్థ మరియు ఫ్యూడల్ వ్యవస్థ అన్నప్పటికి మూడు ఒక్కటే.
* <u>**భూపరిమితి చట్టం 1972-75**</u>
* భూ పరిమితి చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి 1972 సెప్టెంబరులో ఆమోదించాయి.
* భూ పరిమితి చట్టం 1972 ఆంధ్రప్రదేశ్ ఆమోదించగా, 1975 జనవరి నుండి అమలులోనికి వచ్చినది.
* భూ పరిమితి చట్టాలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రం పశ్చిమ బెంగాల్.

<u>**ముఖ్యమైన సంవత్సరములు**</u>

1950 - మద్రాస్ ఎస్టేటు బిల్లు అమలులోనికి వచ్చినది.

1927 - తెలంగాణలో వెట్టిని నిర్మూలిస్తూ చట్టం చేశారు.

1949 ఆగష్టు 15 - 'నిజాం' ఫర్మానా ద్వారా చిన్న చిన్న రాజ్యాలుగా ఉన్న జాగీర్లను రద్దు చేయుట

1950 - అన్ని రకాల కౌలు దారులకు రక్షణ కల్పిస్తూ, హైదరాబాదు కౌలుదారి చట్టం

1955 - హైదరాబాదు ఇనాం భూముల రద్దు చట్టం.

1951 - వినోబాభావే భూదాన ఉద్యమాన్ని ప్రారంభించుట.

1972 - భూ పరిమితి చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఆమోదించాయి. ఈ చట్టం 1975 నుండి అమలులోనికి వచ్చినది. దీని వలన రాష్ట్రంలో మిగిలిన భూమి 8 లక్షలుగా నమోదు అయింది.

## <u>కీలక పదాల వివరణ</u>

* **భూ పరిమితి -** ఒక కుటుంబం ఎంత భూమి కలిగి ఉండాలనే పరిమితి.
* **ఖుద్‌కాస్త్ -** జమీందారుల సొంత భూమి. దీంట్లో కూలీలచే పని చేయిస్తారు.
* **సర్ఫ్-ఎ-ఖాస్ -** నిజాం యొక్క సొంత ఆస్తి
* **కౌలుదారీ చట్టం -** కౌలు దారులను భూ యజమానులుగా ప్రకటించిన చట్టం
* **బేగార్/వెట్టి -** రైతాంగంతో బలవంతంగా డబ్బులు ఇవ్వకుండా పని చేయించుట.
* **ఫర్మానా -** నాటి నిజాం ప్రభుత్వ ఉత్తర్వులు
* **మక్తాలు -** నిజాం పాలనలో చిన్న చిన్న రాజ్యాలు
* **భూదాన ఉద్యమం -** వినోబాభావే ప్రారంభించాడు. భూమి ఉన్న వారి నుండి సేకరించి, లేని వాళ్ళకు పంచడం.
* **భూ కమతం -** ఒక యజమాని కలిగి వున్న భూమి.
* **జాగీరు దారీ వ్యవస్థ -** చిన్న చిన్న రాజ్యాలను జాగీర్లు అనేవారు. వీటిని పాలించే వారిని జాగీర్దారులు అంటారు.

1. * సర్ఫ్-ఎ-ఖాస్ అనగా **(2015)**

   1) నిజాం సొంత జాగీరు 2) దేశ్‌ముఖ్‌ల జాగీరు

   3) ఇనాం భూముల నుండి వచ్చే ఆదాయం 4) దొరల సొంత భూమి

2. * ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించు వరకు, వీరు హైదరాబాదు రాష్ట్రమునకు రాష్ట్ర అధిపతిగా వ్యవహరించిరి. **(2013)**

   1) భారత రాష్ట్రపతి నియమించిన వ్యక్తి 'రాజ్‌ప్రముఖ్' గా 2) నిజాం 'రాజ్ ప్రముఖ్' గా

   3) భారత ప్రభుత్వ హోం మినిస్టర్ 4) ఈనాటి గవర్నర్

<u>ప్రాక్టీస్ బిట్స్</u>

1. స్వాతంత్ర్యం వచ్చే నాటికి గ్రామీణ పేదరికం స్థాయి.

   1) 50 శాతం 2) 55 శాతం 3) 60 శాతం 4) 70 శాతం

2. "ఖుద్‌కాస్త్" అనగా

   1) జమీందారుల భూములు 2) పేదల భూములు

   3) ప్రభుత్వ భూములు 4) పైవేవి కావు

3. భూసంస్కరణల చట్టాల వలన క్రింది విషయాలు నెరవేరినవి.

   1) జమీందారులు ఆదాయం కోల్పోయారు. 2) కౌలు దారులు తాము సాగు చేస్తున్న భూమికి హక్కు దారులయ్యారు.

   3) అటవీ, బంజరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

   4) పై 1,2 మరియు 3 వాక్యములు సరియైనవి.

4. "మద్రాస్ ఎస్టేటు బిల్లు" ఈ సం॥ నుండి అమలులోనికి వచ్చింది.

   1) 1960 2) 1970 3) 1950 4) 1980

5. సరియైన జతను గుర్తించుము.

ఎ) 1955 - అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు జమీందారీ వ్యవస్థను రద్దు చేయుట.

బి) 1958 - మద్రాస్ ఎస్టేటు బిల్లు

సి) 1959 - హైదరాబాదు ఇనాం భూముల రద్దు.

డి) 1951 - భూదాన ఉద్యమ ప్రారంభం

1) ఎ మాత్రమే 2) డి మాత్రమే 3) సి మాత్రమే 4) బి మాత్రమే

6. సరికాని జాతను గుర్తించుము.

ఎ) 1955 - హైదరాబాదు ఇనాం భూముల రద్దు

బి) 1950 - అన్ని రాష్ట్రాల్లో జమీందారీ వ్యవస్థ రద్దు

సి) 1950 - మద్రాస్ ఎస్టేటు బిల్లు.

డి) 1978 - ఆంధ్రప్రదేశ్ భూ పరిమితి చట్టం అమలు

1) బి మాత్రమే 2) ఎ మాత్రమే 3) సి మాత్రమే 4) డి మాత్రమే

7. నిజాం రాజ్యం భారతదేశంలో విలీనమైన సంవత్సరం.

1) 1948 సెప్టెంబర్-17 2) 1947 ఆగస్టు -17

3) 1949 నవంబర్ -26 4) 1950 జనవరి 26

8. హైదరాబాదు స్టేటు భారతదేశంలో విలీనమగుటలో కీలక పాత్ర పోషించినది.

1) నెహ్రూ 2) గాంధీ 3) పటేల్ 4) లార్డుకానింగ్

9. 'ఫర్మానా' అనగా

1) ప్రభుత్వ ఉత్తర్వులు 2) నిజాం జారీ చేసే శాసనాలు

3) 1వ వాక్యం సరియైనది 4) 2వ వాక్యం సరియైనది

10. క్రింది సంవత్సరంలో నిజాం ఫర్మానా ద్వారా సంస్థానాలు, మక్తాలతో సహా చిన్న రాజ్యాలుగా ఉన్న జాగీర్లను రద్దు చేశాడు.

1) 1947 ఆగస్ట్ 15 2) 1948 ఆగస్ట్ 15 3) 1949 ఆగస్ట్ 15 4) 1950 ఆగస్ట్ 15

11. క్రింది వాటిని సరిగా జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) జమీందార్ వ్యవస్థ రద్దు | ( ) | (ఎ) 1951 |
| 2) మద్రాస్ ఎస్టేట్ బిల్లు అమలు | ( ) | (బి) 1955 |
| 3) హైదరాబాదు కౌలు దారీ చట్టం | ( ) | (సి) 1950 |
| 4) హైదరాబాదులో ఇనాం భూముల రద్దు | ( ) | (డి) 1950 |
| 5) భూదాన మధ్యమ ప్రారంభం | ( ) | (ఇ) 1950 |

1) 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ

3) 1-సి, 2-ఇ, 3-డి, 4-ఎ, 5-బి 4) 1-ఇ, 2-సి, 3-బి, 4-ఎ, 5-డి

12. సర్వోదయ నాయకుడు

1) గాంధీ 2) నెహ్రూ 3) వినోబాభావే 4) పటేల్

13. భూదాన ఉద్యమాన్ని ప్రారంభించినది.

1) గాంధీ 2) నేతాజీ 3) తిలక్ 4) వినోబాభావే

14. భూదాన ఉద్యమాన్ని ప్రారంభించిన సం॥రము.

1) 1950 ఏప్రిల్ 18 2) 1951 ఏప్రిల్ 18

3) 1952 ఏప్రిటల్ 18 4) 1953 ఏప్రిల్ 18

15. క్రింది వాటిలో సరియైనది.

1) భూదాన ఉద్యమంలో భాగంగా వెదిరె రామచంద్రారెడ్డి 250 ఎకరాలు దానంగా ఇచ్చాడు.

2) భూమిని దానంగా పొందిన మొదటి వ్యక్తి మైసయ్య

3) 1వ వాక్యం సరియైనది. 4) 1 మరియు 2 వాక్యములు సరియైనది.

16. సర్ఫ్ - ఎ - ఖాస్ అనగా

1) నిజాం సొంత ఆస్తి 2) జమీందారుల ఆస్తి 3) ప్రభుత్వ ఆస్తి 4) బంజరు భూమి

17. ఆంధ్రప్రదేశ్‌లో భూ పరిమితి చట్టాన్ని ఆమోదించిన సంవత్సరము

1) 1971 2) 1972 3) 1973 4) 1974

18. ఆంధ్రప్రదేశ్‌లో భూ పరిమితి చట్టం అమలులోనికి వచ్చినది.

1) 1972 2) 1973 3) 1974 4) 1975

19. ఆంధ్రప్రదేశ్ భూ పరిటమితి చట్టం (1972) ద్వారా రాష్ట్రంలో మిగులు భూమి.

1) 5 లక్షలు 2) 6 లక్షలు 3) 8 లక్షలు 4) 10 లక్షలు

20. భూ పరిమితి చట్టాలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రం.

1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్ 3) మధ్యప్రదేశ్ 4) పశ్చిమ బెంగాల్

21. క్రింది వాటిటలో సరియైనది.

1) ఆంధ్రప్రదేశ్ భూ పరిమితి చట్టం 1972

2) ఆంధ్రప్రదేశ్ భూ పరిమితి చట్టం 1975 నుండి అమలు.

3) పై చట్టం ప్రకారం 5గురు సభ్యులకు 10-27 ఎకరాల నీటి వసతి భూమి

4) పై వన్నీ సరియైనవే

22. 1950 నాటికి ఆంధ్ర ప్రాంతం ఏ రాష్ట్రంతో ఉమ్మడిగా ఉండేది.

ఎ) కర్నాటక బి) ఒరిస్సా సి) మహారాష్ట్రం డి) మద్రాసు

23. వెట్టి చాకిరిని భారత ప్రభుత్వం ఎప్పుడు నిషేదించినది.

ఎ) 1927 బి) 1928 సి) 1929 డి) 1930

24. భూగరిష్ఠ పరిమితి ఎప్పుడు అమలులోకి వచ్చింది.

ఎ) 1975 బి) 1976 సి) 1977 డి) 1978

25. ఈ క్రింది వానిలో సరియైనదీ ఏదీ

ఎ) మొదటి భూ గ్రహిత, మైసయ్య బి) మొదటి భూదాత యు.రామచంద్రారెడ్డి.

సి) భూ గరిష్ఠ పరిమితిని సమర్థవంతంగా అమలు పరిచినది పశ్చిమ బెంగాల్

డి) పై వన్నియు

26. భారతదేశం స్వాతంత్ర్యం పొందేనాటికి పేదవారు కోట్లలో

ఎ) 18.6 కోట్లు బి) 52.2 కోట్లు సి) 82 కోట్లు డి) 102 కోట్లు

# 17. పేదరికం - అవగాహన

* రామాచారి **<u>చిత్తూరు</u>** జిల్లాకి చెందిన వాడు సెంటు భూమి కూడా లేదు.

* రామాచారి వృత్తి **<u>వడ్రంగి</u>**

* రామాచారి భార్య అరుణ విజయవాడలోని చెప్పుల కంపెనీలో పని చేయసాగింది.

* తీవ్రమైన ఆకలి కూడా **<u>పేదరికమే</u>**

* మనం తినే ఆహారం నుండి శక్తి లభిస్తుంది. ఈ శక్తిని **<u>కిలో కాలరీల</u>** లో కొలుస్తారు.

* పల్లె ప్రాంతాల వారికి **<u>2,400</u>** కిలో కాలరీలు శక్తి ఇచ్చే ఆహారం అవసరం.

* పట్టణ ప్రాంతాల వారికి **<u>2,100</u>** కిలో కాలరీలు శక్తి ఇచ్చే ఆహారం అవసరం.

* ఒక మనిషికి సగటున రోజుకి కనీసం **<u>2,100</u>** కిలో కాలరీల శక్తి నిచ్చే ఆహారం అవసరం.

* భారత గ్రామీణ ప్రజలు **<u>80</u>** శాతం దాకా, కనీస కాలరీలు ఇచ్చే ఆహారాన్ని తినడం లేదు.

* దేశంలోని గ్రామాల్లో ప్రతి 5గురిలో **<u>4</u>** గురు సరిపడా కాలరీలు లేని ఆహారాన్ని తింటున్నారు.

* పట్టణ ప్రాంతాల్లో ప్రతి 5 గురిలో **<u>3</u>** గురు తక్కువ కాలరీలు ఉన్న ఆహారాన్ని తింటున్నారు.

* ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలిసికోవడానికి భారత ప్రభుత్వం ప్రతి నాల్గు లేదా ఐదు సంవత్సరాలకు ఒక **<u>జాతీయ నమూనా సర్వే</u>** (National Sample Survey) ని నిర్వహిస్తుంది.

* **<u>2004</u>** లో సగటున ప్రతి వ్యక్తి ఎన్ని కాలరీలు తీసికుంటున్నారో (National Sample Survey) నిర్వహించింది.

* ప్రామాణిక స్థాయిలో కాలరీలు తీసికొని వాళ్ళందరిని **<u>పేదలుగా</u>** పరిగణించవచ్చు.

